సూర్య
తెలుగు దినపత్రిక
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
గురువారం, 23 , నవంబర్ 2023



## పుస్తక పఠనం ఉన్నత జీవితాన్ని ఇస్తుంది

**కాళోజీ గ్రంథాలయాన్ని ప్రారంభించిన జెడి లక్ష్మీనారాయణ**

**నృత్య, మేళతాళాలతో ఘనంగా ఆహ్వానం**



2 లో..

# పోలింగ్ నిర్వహణకు పటిష్ట చర్యలు

- నవంబర్ 27 నాటికి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి
- ఇంటి వద్ద నుంచి ఓటు స్వీకరించే ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేస్తాం
- భారత ఎన్నికల కమిషన్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



**జనగామ ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య):**
అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించి సన్నద్ధంగా ఉన్నామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్ లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ, జిల్లాలో ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్నామన్నారు.జిల్లాలో బ్యాలెట్ యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలునిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని అన్నారు. పోలింగ్ నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25 నుంచి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో ఉప ఎన్నికల అధికారిని సుహాసిని, సిపిఓ ఇస్మాయిల్, ఎన్ఐసి జెడి రాంప్రసాద్, ఏవో రవీందర్, ఎన్నికల తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులకు తలనొప్పిగా మారిన చేరికలు



**-ఇట్లాగే కొనసాగితే పార్టీ ఎదుగుదలకే మోసం**

**-గుసగుసలాడుతున్న గ్రామ ప్రజలు**

**ఇనుగుర్తి నవంబర్ 22 మేజర్ న్యూస్( సూర్య):**
ఇనుగుర్తి మండల కేంద్రంలోని ఇనుగుర్తిలో వివిధ పార్టీల నుంచి చేరిన నాయకులతో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు తలనొప్పిగా మారుతోందని పార్టీతో పాటు సానుభూతి పరులు గుసగుసలాడుతున్నారు. ఇట్లాగే కొనసాగితే పార్టీ ఎదుగుదలకే మోసం వస్తుందని రుస రుసలాడుతున్నారు.పార్టీలో కొత్తగా చేరిన వారు ఆధిపత్య ధోరణిని వ్యక్తం చేస్తున్నాడం పట్ల పార్టీ సీనియర్లు జీర్ణించుకోలేక పోతున్నారని ఆవేదం వ్యక్తమవుతోంది. తీరు మార్చుకొని కలిసిపోతే పాతవారు సైతం కొత్తవారిని కొత్త పాత తేడా లేకుండా చూసినట్టయితే పార్టీ మరింత బలోపేతం చెందుతుందని పలువురు అనుకుంటున్నారు.

## ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు పటిష్ట చర్యలు

**సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్**



2 లో..

**భూపాలపల్లి, సూర్య ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్:**
ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ అన్నారు.బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ , ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు.

# ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు పటిష్ట చర్యలు



సీనియర్ డీ.ఈ.సి నీతిష్ వ్యాస్ మాట్లాడుతూ, నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని. అన్నారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటి చేసే అభ్యర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజేయాలని అన్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు మద్యం పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సి విజల్ యాప్ వినియోగం పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం , గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలో 60శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నాపై నిరాధారమైన ఆరోపణలు...

### బీఆర్ఎస్ లో కష్టపడే వారికి గుర్తింపు కరువు అందుకే కాంగ్రెస్ లో చేరా...

### రైతుబంధు మండల కన్వీనర్ దామర కొండ ప్రవీణ్ కుమార్...



కేసముద్రం, నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): టీఆర్ఎస్ లో 2001 నుంచి కష్టపడి పని చేస్తూ, పార్టీ నిర్ణయం మేరకు స్థానిక ఎన్నికలతో పాటు రెండు పర్యాయాలు మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా భానోత్ శంకర్ నాయక్ గెలుపు కోసం కృషి చేసినప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడం వల్ల, కొందరి ప్రవర్తన వల్ల పార్టీకి దూరం కావలసి వచ్చిందని, పార్టీ మారగానే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని కేసముద్రం మండల రైతు బంధు కన్వీనర్,టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దామర కొండ ప్రవీణ్ కుమార్ అన్నారు. ప్రవీణ్ కుమార్ ఇటీవల టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో ఇటీవల అమీనాపురం గ్రామంలో మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో కొందరు స్థానిక నాయకులు తనపై అనుచిత,నిరాధారమైన వ్యాఖ్యలు, ఆరోపణలు చేయడాన్ని ప్రవీణ్ కుమార్ బుధవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖండించారు. పదేళ్లుగా టిఆర్ఎస్ లో అలుపెరగకుండా పార్టీ పటిష్టత కోసం, పార్టీ తనకు అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తన సొంత డబ్బులను ఖర్చు చేసినప్పటికీ నామినేటెడ్, ప్రోటోకాల్ పదవులు ఇవ్వకపోవడం, తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకపోవడంతో మనస్థాపానికి గురై పార్టీకి దూరమయ్యానని చెప్పాడు. తాను ఎలాంటి భూఆక్రమణలకు పాల్పడలేదని కష్టార్జితంతో భూమిని ఖరీదు చేశానని, తన చెల్లి బావ సహకారంతో ఆర్థికంగా బలపడి తన పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానని, గ్రామ సర్పంచ్ గా నిస్వార్థంగా పనిచేసి అమీనాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కూడా తనదేనని చెప్పాడు. అటు పార్టీ అభివృద్ధికి, ఇటు గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషిచేసినా, మార్కెట్ చైర్మన్ పదవి తనకు ఇస్తానని మూడుసార్లు వాగ్దానం చేసినప్పటికీ చివరి క్షణంలో ఇతరులకు ఇవ్వడం వల్ల తనకు మనస్థాపం కలిగించారని చెప్పాడు. ఆర్థికంగా తాను నష్టపోయిన విషయాన్ని అనేక పర్యాయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని, కొందరి వల్ల పార్టీకి నష్టం కలిగించే వ్యవహారంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందించలేదని చెప్పాడు. పొమ్మనలేక పొగ పెట్టిన చందంగా తనపై అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని దీనితో తప్పని పరిస్థితుల్లో తాను పార్టీ విడాల్సి వచ్చిందని చెప్పాడు. తాను ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడలేదని ఎక్కడైనా ఏ చిన్న పొరపాటు చేసినా రుజువు చేయాలని సవాల్ విసిరాడు.ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే, మంత్రి సమక్షంలో తనపై కొందరు స్థానిక నాయకులు నిరాధారమైన, వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే, మంత్రి అడ్డుకోకపోవడం సరైంది కాదన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అనేక సంవత్సరాలుగా తాను కృషి చేసిన అంశాన్ని పూర్తిగా విస్మరించడం శోషనీయమన్నారు. తన చేయూతతో రాజకీయంగా ఆర్థికంగా నిలదొక్కుకున్న వారే తనను విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పాడు.పార్టీ కోసం, అమీనాపురం గ్రామ అభివృద్ధి కోసం తాను చేసిన కృషి ప్రజలందరికీ తెలుసని ప్రవీణ్ స్పష్టం చేశారు. పార్టీ మారగానే తనను శత్రువుగా చూడడం సరైన పద్ధతి కాదన్నారు. రాజకీయాలు శాశ్వతం కాదని, మానవ సంబంధాలు ముఖ్యమని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రవీణ్ హితవు పలికారు.

## పుస్తక పఠనం ఉన్నత జీవితాన్ని ఇస్తుంది

### కాళోజీ గ్రంథాలయాన్ని ప్రారంభించిన జేడి లక్ష్మీనారాయణ

### నృత్య, మేళతాళాలతో ఘనంగా ఆహ్వానం






గంగారం మేజర్ న్యూస్ సూర్య నవంబర్ 22 : గంగారం మండలం కొమట్లగుడెమ్ లో జె డీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా కాళోజీ పుస్తకాలయాన్ని ప్రారంబించారు.గంగారం మండలం కోమట్లగుడేమ్ గ్రామ పంచాయతి పరిధిలో శ్రీ కోదండ రామాలయ సేవా సమితి ఆధ్వర్యంలో కాళోజీ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పింగిలి పౌండేషన్ వారి సహకారం తో జేడి లక్ష్మీనారాయణ సంస్థ వారు సహాయ సహకారాలు అందివ్వడం జరిగింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేడి లక్ష్మీనారాయణ హాజరయ్యారు. స్థానిక కోదండ రామాలయ సేవా సమితి వారు ఆయన్ను ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికారు. ముందుగా రామాలయంలో పూజలు నిర్వహించి కాళోజీ గ్రంథాలయాన్ని ప్రారంభించిన అనంతరం సభ ఏర్పాటు చేయగా జేడి లక్ష్మీనారాయణ ప్రసంగించారు. ప్రతి మనిషి నిత్యం పుస్తక పఠనం వల్ల సమాజంలో ఉన్నత స్థితికి ఎదుగుతాడు అన్నారు. భారత దేశం లో నలందా, తక్షసిలా లాంటి అతిపెద్ద పుస్తక బండాగారాలుండేవి, దీని ద్వారా భారతీయులు చైతన్యం అవుతున్నారు. అని బ్రిటిష్ పాలకులు వాటిని దహనం చేశారు. ఆలయాలు మూడు ఉంటాయి అవి దేవాలయం, విద్యాలయం, గ్రంథాలయం అన్నారు. ప్రతి విద్యార్థి పుస్తక పఠనం వల్ల నే ఉన్నతస్థాయి కి ఎదుగుతారణ్ణారు. ఈ కార్యక్రమంలో కొదండ రామాలయ సేవా సమితి అధ్యక్షుడు సైప సురేష్, కార్యదర్శి ప్రతాపాని శ్రీకాంత్, జెడ్పీటీసీ రమ,వైస్ ఎంపిపి వీరభద్ర, తుడుందెబ్బ నాయకులు బుర్క యాదగిరి, అగబోయిన రవి, సర్పంచ్ లు సుగుణ లక్ష్మయ్య, ఇరుప సూరయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## భారీ మెజార్టీతో గెలిపించండి మా నాన్నను తేజస్విని

### -మళ్లీ వచ్చేది కారే గెలిచేది బి ఆర్ ఎస్

### గులుదు గులువుడే కారు గుర్తుకే ఓటు



ఇనుగుర్తి నవంబర్ 22 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి గ్రామంలో చిన్న బస్టాండ్ రాత్రి ప్రచారంలో భాగంగా ఇనుగుర్తి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఇనుగుర్తి గ్రామంలో కేసిఆర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో మా నాన్న ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను గెలిపించాలని ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటు అభ్యర్థించడం జరిగినది. ఈ సందర్భంగా తేజస్విని మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రం కేసిఆర్ నాయకత్వం దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని,అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా కేసీఆర్ అన్ని విధాల వినూత్న పథకాలు ప్రవేశపెట్టడమే గాక విజయవంతంగా అమలు చేశారని, అలాంటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీని తప్పకుండా మూడోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని, లేకపోతే మనమే తీవ్రంగా నష్టపోతామని తెలిపారు. మానుకోటలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శంకర్ నాయక్ మూడోసారి గెలిపించు కోవాలని రాష్ట్రంలో మన ప్రభుత్వం వస్తుందని, ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ దీకొండ వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, అయ్యగారి పెల్లి గ్రామ సర్పంచ్ మామిడి శోభన్, ఇనుగుర్తి గ్రామ ఎంపిటిసి పింగిలి శ్రీనివాస్-రజిత, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, గౌడ సంఘం అధ్యక్షుడు ఉమ్మగాని మల్లయ్య, ఇనుగుర్తి మండల సోషల్ మీడియా భాస్కర్, వార్డ్ మెంబర్స్ మలపాక రమేష్, పప్పుల యాకన్న, గడ్డం వెంకన్న, గాదుదుల రాజాలు సరిత,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల శీను, పప్పుల వెంకన్న, వేముల శీను, గుండ్రపల్లి శ్రీను, నవనందుల శ్రీను, బోల్ల కొమురయ్య, సట్ల భిక్షం, మోటమరి యాకసాయిలు, సోషల్ మీడియా ఇన్చార్జులు బూర రజిని, ఎలమద్రి ప్రభాకర్, పసునూరి శ్రీకాంత్, యూత్ నాయకులు, గోపందాస్ కృష్ణ, బేతమల్ల సురేష్, బేతమల్ల మనోజ్, దేవులపల్లి సునీల్, కొరివి కోటి, నాగెల్లి కిరణ్, బూర రాజేష్, పప్పుల శ్రీశైలం, చీదురు రాము, జక్కుల రవి, కొమ్మనబోయిన మహేందర్, విజేందర్, తమ్మడపెల్లి ఏసు, భూపతి భరణి, పప్పుల కుమారస్వామి, బేతమల్ల మధు, నాగేల్లి సాగర్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ శిక్షణ బాధ్యతగా భావించాలి



**–ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య):**
రెండో విడత పోలింగ్ శిక్షణ బాధ్యతగా తీసుకోవాలని సమగ్ర అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులలో భాగంగా రెండో విడత ను ఈనెల 21 ,22 తేదీలలో పిఓలు ఏపీవోలకు మహబూబాబాద్ నియోజకవర్గం వారికి డిగ్రీ కళాశాలలోనూ డోర్నకల్ నియోజకవర్గ వారికి మరిపెడలోని మోడల్ స్కూల్లోనూ శిక్షణ తరగతుల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొని పోలింగ్ విధానంపై పిఓలకు ఏపీవోలకు ఉండే బాధ్యతలను వివరించారు. అవగాహన ప్రధానమని ఆందోళన పడరాదన్నారు.పోలింగ్లో పాల్గొనే అధికారులు అందరికీ పోస్టల్ బ్యాలెట్లు అందజేస్తామని వేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. నవంబర్ 30వ తేదీన చేపట్టే పోలింగ్ కు ఒకరోజు ముందుగానే అనగా 29వ తేదీన చేరుకో నవలసి ఉంటుందన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు కూడా చేశామని పోలింగ్ సామాగ్రి స్వీకరించేటప్పుడు చెక్ లిస్టులో చూసుకొని ప్రతి ఒక్కటి స్వీకరించాలన్నారు. పోలింగ్ అధికారులు తొందరపడకూడదని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామన్నారు. ఈ శిక్షణ తరగతుల కార్యక్రమంలో డోర్నకల్ మహబూబాబాద్ రిటర్నింగ్ అధికారులు నరసింహారావు, అలివేలు ,సహాయ రిటర్నింగ్ అధికారులు నాగ భవాని సైదులు,నరేష్ భగవాన్ రెడ్డి, శిక్షణ తరగతుల నోడల్ అధికారి రామారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రోడ్ షో లో మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్



**–తను చేసిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలే ప్రధాన ఆయుధంగా రోడ్ షోల నిర్వహణ.**

వర్ధన్నపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ ( సూర్య ): వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో సార్వత్రిక ఎన్నకలలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం కట్రియాల గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఈ నియోజకవర్గానికి ఒక పర్యామం ఎమ్మెల్యే గా పనిచేసిన రోజులలో నియోజకవర్గ ప్రజలకి చేసిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలను వివరిస్తూ నా తర్వాత నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన అభ్యర్థి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు తప్ప అభివృద్ధి చేసిన పాపన పోలేదని తెలిపారు. నేను చేసిన అభివృద్ధి సాక్షాదారులతో నిరూపిస్తా నా వద్ద ఉన్నాయి నీవు చేసిన దుర్వినియోగం భూధాంధాలు ప్రతిదీ నీ చిట్టా నవద్ద ఉంది.దమ్ముంటే వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ లో ప్రజా క్షేత్రంలో నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఇంకో ఆయన కాంగ్రెస్ నుంచి వచ్చిన వ్యక్తి ఇక్కడి స్థానికుడు కాదని ఆయనది పక్క రాష్ట్రమని అతని తండ్రి ఇక్కడ ఉద్యోగరీత్యా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారని అతను ఈరోజు నేను ఎమ్మెల్యేగా చేస్తానని వస్తే నమ్మకండి అని తెలుపుతూ ముక్కు మొహం తెలియనోడు మనకే సేవ చేస్తాడా అని అన్నాడు.ఆటగాడు వేటగాడు వస్తున్నారు ఇలాంటి పగటి వేశగాళ్లు ఎందరో వస్తారు వారి మాయమాటలు నమ్మి మోసపోకండి అభివృద్ధి ఎవరు చేస్తారని గుర్తించి అభివృద్ధి చేసిన నన్ను దీవించండి అని అన్నారు.

# ఎన్నికల వ్యయ వివరాలు పక్కాగా నమోదు చేయాలి



**– ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్**

నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):
నర్సంపేట నియోజక వర్గ ఆర్వో కార్యాలయాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ బుధవారం రెండవ సారి సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకుపొలిటికల్ పార్టీల వ్యయ వివరాలను నమోదు వివరాలు, షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్ వివరాలు తేడా ఉంటే వాటి ఖర్చుల వ్యత్యాసాన్ని నోటీసులు జారీ చేసి వివరాలను 48 గంటల్లోపు తెప్పించుకోవాలని సహాయ వ్యయ పరిశీలకులు తోట శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ రావు, నర్సంపేట ఏ ఆర్వో విశ్వ ప్రసాద్, సహాయ ఎన్నికల పరిశీలకుల సిబ్బంది వినోద్,తదితరులు పాల్గొన్నారు. ఎసెన్షియల్ పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు నర్సంపేట ఆర్వో ట్రైనింగ్ సెంటర్ లో ఎసెన్షియల్ పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు.ఎసెన్షియల్ ఓటర్లు మొత్తం 19 కి గాను 17 ఓట్లు పోల్ అయ్యాయని నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కె. కృష్ణ వేణి ఒక ప్రకటనలో తెలిపారు.

# హోమ్ ఓటింగ్ పటిష్టంగా చేపడతాం

**–జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య)బీ
ఈనెల 23, 24 తేదీలలో హోమ్ ఓటింగ్ పటిష్టంగా చేపడతామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం ఐ.డి. వో. సి. లోని కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ను ఢిల్లీ నుండి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రధాన ఎన్నికల అధికారి నితీష్ కుమార్ వ్యాస్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజుతో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక వివరిస్తూ ఈనెల 23, 24 తేదీలలో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నామని ఎటువంటి సమస్యలు రాకుండా పటిష్టంగా చేపడతామని తెలిపారు.జిల్లాలో 101 డోర్నకల్ నియోజకవర్గం 102 మహబూబాబాద్ నియోజకవర్గం లు ఉన్నాయన్నారు.ఓటర్ సమాచార స్లిప్పులను 87% పంపిణీ చేశామన్నారు అదేవిధంగా 7859 ఓటరు ఫోటో గుర్తింపు కార్డులు (ఏ పిక్ )లను పంపిణీ చేస్తున్నమన్నారు.పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తున్న పోలింగ్ అధికారుల నుండి పోస్టల్ బ్యాలెట్ లను స్వీకరిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి నితీష్ కుమార్ వ్యాస్ మాట్లాడుతూ రిసెప్షన్ సెంటర్లు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు బ్యాలెట్ ఓట్స్ టెండర్ ఓట్స్ ప్రింటింగ్ ను అడిగి తెలుసుకున్నారు. రాండమైజేషన్ పక్కాగా నిర్వహించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పీ సీఈవో రమాదేవి ఎన్నికల నోడల్ అధికారులు నర్మదా, రామారావు, సుబ్బారావు, ఎన్నికల విభాగం తాసిల్దార్ పవన్ కుమార్ రంజిత్,ఈడీఎం ఎన్ఐసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరిగేలా చూడాలి

**–వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్**



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీ అంజనీ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష లో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా.సంగ్రామ్ సింగి జీ పాటిల్ హాజరయ్యారు. ఈ సమీక్షా లో ఎన్నికల పై సమీక్షించారు. పోలింగ్ బూత్ వద్ద పోలీస్ బందోబస్త్ వివరాల పై చర్చించారు.అనంతరం లాంగ్ పెండింగ్ కేసులు,సైబర్ నేరాలు, ఇతర అంశాల గురించి చర్చించారు.ఈ సమీక్షలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాలాజీ వర ప్రసాద్, ఎలక్షన్ సెల్ మరియు ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.



# ఎన్నికల వ్యయ వివరాలు పక్కాగా నమోదు చేయాలి

**- ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్**

నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):

నర్సంపేట నియోజక వర్గ ఆర్వో కార్యాలయాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ బుధవారం రెండవ సారి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పొలిటికల్ పార్టీల వ్యయ వివరాలను నమోదు వివరాలు, షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్ వివరాలు తేడా ఉంటే వాటి ఖర్చుల వ్యత్యాసాన్ని నోటీసులు జారీ చేసి వివరాలను 48 గంటల్లోపు తెప్పించుకోవాలని సహాయ వ్యయ పరిశీలకులు తోట శ్రీనివాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీవ రావు, నర్సంపేట ఏ ఆర్వో విశ్వ ప్రసాద్, సహాయ ఎన్నికల పరిశీలకుల సిబ్బంది వినోద్,తదితరులు పాల్గొన్నారు.



**ఎసెన్షియల్ పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని ఏర్పాటు**

నర్సంపేట ఆర్వో ట్రైనింగ్ సెంటర్ లో ఎసెన్షియల్ పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఎసెన్షియల్ ఓటర్లు మొత్తం 19 కి గాను 17 ఓట్లు పోల్ అయ్యాయని నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి కె. కృష్ణ వేణి ఒక ప్రకటనలో తెలిపారు.

## కార్తీక దీపోత్సవానికి రూ.5 వేలతో నూనె వితరణ



గణపురం, నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 27 సోమవారం నిర్వహించే కార్తీక దీపోత్సవానికి మండల కేంద్రానికి చెందిన పబ్బ కళ్యాణి శివశంకర్ గౌడ్, ఏటూరునాగారం ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ శ్రావణి దంపతులు రూ.5 వేల తో ఆలయానికి నూనె క్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి నూనెను అందించిన ఇరువురు దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిందిలి.

## సంస్థ మనుగడ కోసం అంకితభావంతో పని చేయాలి

**భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ**

భూపాలపల్లి టౌన్ నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని భూపాలపల్లి డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం టి.ఎస్.ఆర్.టి.సి భూపాలపల్లి డిపో ప్రారంభమై 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా డిపోలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ జి.ఆర్. రెడ్డి టి.ఐ.3, నజీర్ గ్యారేజ్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు గ్యారేజ్ సిబ్బంది కండక్టర్లు డ్రైవర్ లు పాల్గొనగా అక్టోబర్ నెలలో డిపో కి ఆదాయం తెచ్చిన ఉద్యోగులకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. బహుమతి పొందిన వారిలో కండక్టర్లు డ్రైవర్ లు జె. సి.రాజు, కే.ఎం. కృష్ణ, సిహెచ్. తిరుపతి, డి.రాజయ్య, ఎ.లార్ నాయక్, యు. ఆర్. కృష్ణ, ఎస్. రమేష్, బి. దేవేందర్, డి. భాగ్యలక్ష్మి, టీ.బీ.రిషి, వెంకటేశ్వర్లు, జె. రాజేందర్, ఎం.ఎస్ .కుమార్ ఎండి. వై. అలీ లకు ప్రశంస పత్రాలను అందజేశారు.



## భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర



**రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తున్న బిఆర్ఎస్ బిజెపి లు**

భూపాలపల్లి టౌన్ నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూ రద్దు చేసే కుట్రలు చేస్తున్నారని భూపాలపల్లి జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావుకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నట్లు బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ప్రకటించారు. పట్టణంలో ని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూటిఆర్ఎస్ బిజెపిలో భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనుధర్మ శాస్త్రాన్ని అమలు పరిచేందుకు లోలోపల కుట్ర పన్నుతున్నారని భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బిఆర్ఎస్, బిజెపి లను తెలంగాణలో లేకుండా ప్రారదోలాలని వారు పిలుపునిచ్చారు. సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఒకే కుటుంబం పరిపాలిస్తు తాము లేకుంటే ప్రజలకు బ్రతుకు లేదనే పరిస్థితుల్లోకి నెట్టివేశారని దుయ్యబట్టారు. న్యాయవాదులకు ఎలాంటి ప్రాణ రక్షణ చర్యలు లేవని, ఆకారణంగా న్యాయవాదులను హత్య చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులకు ప్రత్యేక చట్టంతో పాటు సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస చారి, చల్లూరి మధు,చిరంజీవి,పగడాల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.



## సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రోడ్ షో లో మాట్లాడుతున్న కొండేటి శ్రీధర్

**-తను చేసిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలే ప్రధాన ఆయుధంగా రోడ్ షోల నిర్వహణ.**

వర్ధన్నపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ ( సూర్య ):

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో సార్వత్రిక ఎన్నకలలో భాగంగా వర్ధన్నపేట మండలంలోని కడారిగూడెం కట్రియాల గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ నేను ఈ నియోజకవర్గానికి ఒక పర్యామం ఎమ్మెల్యే గా పనిచేసిన రోజులలో నియోజకవర్గ ప్రజలకి చేసిన అభివృద్ధిని సంక్షేమ ఫలాలను వివరిస్తూ నా తర్వాత నియోజకవర్గంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన అభ్యర్థి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాడు తప్ప అభివృద్ధి చేసిన పాపన పోలేదని తెలిపారు. నేను చేసిన అభివృద్ధి సాక్షాదారులతో నిరూపిస్తా నా వద్ద ఉన్నాయి నీవు చేసిన దుర్వినియోగం భూధాంధాలు ప్రతిదీ నీ చిట్టా నవద్ద ఉంది. దమ్ముంటే వర్ధన్నపేట అంబేద్కర్ సెంటర్ లో ప్రజా క్షేత్రంలో నిరూపిస్తానని సవాల్ విసిరారు. ఇంకో ఆయన కాంగ్రెస్ నుంచి వచ్చిన వ్యక్తి ఇక్కడి స్థానికుడు కాదని ఆయనది పక్క రాష్ట్రమని అతని తండ్రి ఇక్కడ ఉద్యోగరీత్యా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారని అతను ఈరోజు నేను ఎమ్మెల్యేగా చేస్తానని వస్తే నమ్మకండి అని తెలుపుతూ ముక్కు మొహం తెలియనోడు మనకే సేవ చేస్తాడా అని అన్నాడు. ఆటగాడు వేటగాడు వస్తున్నారు ఇలాంటి పగటి వేశగాళ్లు ఎందరో వస్తారు వారి మాయమాటలు నమ్మి మోసపోకండి అభివృద్ధి ఎవరు చేస్తారని గుర్తించి అభివృద్ధి చేసిన నన్ను దీవించండి అని అన్నారు.

## భారాస కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి



**నర్సంపేట ప్రతినిధి : మేజర్ న్యూస్ (సూర్య ):**

భారాస కుటుంబ పాలను చరమగీతం పాడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని నర్సంపేట బీజేపీ అభ్యర్థి కంభంపాటి ప్రతాప్ అన్నారు. బుధవారం పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రచారాన్ని పట్టణం లోని 13,14 వార్డులలో గడపగడప ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని,భారాస కుటుంబ పాలను చరమగీతం పాడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు ఎన్నుకుంటే నీళ్లు, నిధులు నియమాకాలు లేవని, కానీ తెలంగాణ ద్రోహులని మంత్రులను చేసుకుని తర్వాత తెలంగాణ ప్రజలు ఇబ్బంది పడేవిధంగా పరిస్థితి చేసినటువంటి ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. తెలంగాణ ఉద్యమం లో ఎంతమంది విద్యార్థులు ఆత్మబలి దానాలతో తెలంగాణ వచ్చిందని, కానీ రాష్ట్రంలో ఉద్యోగాలు రాక విద్యార్థులు గ్రూప్ నోటిఫికేషన్ అన్నీ లీకులే నని,9 ఏళ్లలో ఏ ఒక్కరిగైనా రేషన్ కార్డు కొత్తది ఇవ్వలేని ఘనత ఈ బిఆర్ఎస్ ప్రభుత్వమేదని అన్నారు. మాయ మాటలు కేసీఆర్ తెలంగాణకు చేసింది ఏమీ లేదని,నరేంద్ర మోడీ వరికి 3100 రూపాయలు మద్దతు ధర ప్రకటించాడని,ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందించే విధంగా రూపకల్పన చేశారని బీజేపీ కి ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్ , వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాముబూత్ అధ్యక్షులు కోమండ్ల సప్తగిరి,చెను నరేష్, బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మేము అధికారంలోకి వస్తాం..



**- గ్యారంటీ పథకాలను అమలు చేస్తాం..**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిరా**

ఈసారి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు. బుధవారం మండలంలోని పతేషపూర్, ఇబ్రహీంపూర్, లక్ష్మి తండా, రామచంద్ర గూడెం, శివాజినగర్, మల్లంపల్లి, ఖిలా షాపూర్, కంచనపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు ప్రజలు నమ్మి రెండుసార్లు అధికారం ఇస్తే, ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యాడని మండి పడ్డారు. ఈ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నామరూపం లేకుండా చేసే రోజులు ఎంతో దూరంలో లేవని అన్నారు. ఎన్కౌంటర్లో సృష్టికర్త, మహిళలంటే చిన్న చూపు గల కడియం శ్రీహరి నియోజక వర్గంలో ఏం మొహం పెట్టుకొని మహిళ లను ఓట్లు అడుగుతారని ఆమె ప్రశ్నించారు. కడియం శ్రీహరి రెండుసార్లు మంత్రి పదవి, ఉప ముఖ్యమంత్రి పదవి, ఇప్పుడు ఎమ్మెల్సీగా ఉన్న కడియం శ్రీహరి ఇన్నేళ్లలో స్టేషన్గన్పూర్ నియోజక వర్గాన్ని ఏం అభివృద్ధి చేశాడో ప్రజలకు జవాబు చెప్పాలని ఆమె డిమాండ్ చేసారు. నీళ్లు నిధులు నియామకాలు అన్న నినాదంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేసి, విద్యార్థులు రక్తం చిందించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని, బంగారు తెలంగాణ పేరుతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్,ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోచుకుని తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆమె మండిపడ్డారు.ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ పేరుతో నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడు తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు ప్రజలు కర్రు కాచి వాతలు పెట్టే రోజులు ఎంతో దూరంలో లేవని ఆమె అన్నారు. రాబోయే ఎన్నికల్లో స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని ఆమె అన్నారు.రాబోయే ఎన్నికల్లో తనను అదిరించి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాసన్ పెల్లి లింగాజీ,ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్,కోళ్ల రవి గౌడ్,కావటి భాస్కర్ యాదవ్, జీడి కంటి రాజ్ కుమార్, యువరాజ్, సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ గౌడ్,ఎంపీటీసీలు పేర్ని ఉషా రవి, అల్లిబిల్లి కృష్ణ, బానోతు బిక్షపతి నాయక్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలి

**మండలంలో భారీ ర్యాలీ, ముమ్మర ప్రచారం.**

**బిజెపి బిఆర్ఎస్ ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయి.**

**బయ్యారం ఉక్కు పరిశ్రమ గార్ల బైరటీస్, రోళ్ళపాడు సీతారామ ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికి పోరాడుతా.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్**





బయ్యారం నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య)

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడటంలో సిద్ధంగా ఉండే సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి, ముమ్మర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి పార్టీలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులుగా, మచ్చలేని మనిషిగా ఉన్న దుగ్గి కృష్ణను సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని ప్రజా సమస్యల పోరాటానికి, కార్మికుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం పోరాడే, కష్టజీవులు పేద ప్రజలకు అండగా ఉండే సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆకాంక్షించారు. కేంద్రంలోని బిజెపి భారతదేశాన్ని పరిపాలించే శక్తిగా ఉన్నదని, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ పునర్విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమను నెలకొల్పడంలో బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వం ఒకరిపై మరొకరు కుంటి సాకులు చెబుతూ పరిశ్రమను నెలకొల్పడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ... బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన, గార్ల మండలంలో బైరటీస్, పోడు భూముల సమస్యల పరిష్కారం, రోళ్ళపాడు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం పెద్ద చెరువుకు నీరు అందించడం వంటి సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు. ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధితో పాటు, నియోజకవర్గ స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కార పోరాటంలో ముందుండే సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రజలు ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిత్యం ప్రజల కోసం కార్మికుల కోసం పనిచేస్తున్న సిపిఐ(ఎం) పార్టీ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మందా రాజన్న, సిఐటీయు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజమౌళి, హరినాయక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు పాల్గొన్నారు...

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నల్లెల్ల గ్రామంలో బిఆర్ఎస్ నుంచి భారీగా చేరికలు**

**స్వాగతించిన కాంగ్రెస్ పార్టీ కురవి మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్**



సీరోల్ నవంబర్ 22: మేజర్ న్యూస్ (సూర్య)

రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి.వీరభద్రం అన్నారు.నల్లెల్ల గ్రామంలో నిర్వహించిన పార్టీ చేరికల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో రాంచంద్రునాయక్ 50వేల మెజారిటీతో విజయం సాధించాబోతున్నాడని డిసెంబర్ మూడో తేదీన ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరు నెలల లోపే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుమని తెలిపారు నల్లెల్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. నల్లెల్ల గౌడసంఘం అధ్యక్షులు బండి.సుధాకర్ ఉపాధ్యక్షులు బండి మల్లయ్య జిల్లా రజక సంఘం అధ్యక్షులు ఓరుగంటి.వెంకన్న షైక్.జమలుద్దిన్,షైక్.నల్మాన్,వేండిచర్ల.వెంకన్న,వేండిచర్ల వీరన్న,బండి.పుల్లయ్య,బండి వెంకన్న, గ్రామ కోఆప్షన్ మెంబర్ బండి.నాగమణి,బండి.వీరేష్, కొంపల్లి.యశ్వంత్,సన్నీ,,సాయికృష్ణ,బండి.ఎల్లా గౌడ్, బండి.రాజు, బండారి.రోహిత్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రునాయక్ సతీమణి డాక్టర్ ప్రమీల మాజీ ఎంపిటిసి అంబటి.శకుంతల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి.మల్లయ్య గ్రామ సీనియర్ నాయకులు తోట నారాయణ,ఎడ్ల.వెంకన్న బండి.ఉప్పలయ్య,ఆవుల కందయ్య బండి.వెంకన్ మంద.వీరన్న,మీసాల వెంకన్న కొత్త ఉపేందర్ కాసుల శ్రీను పాసిని శ్రీశైలం,కొత్త.అంజయ్య బండి సైదులు,కత్తి.పుల్లయ్య బండి.బంగారి యూత్ నాయకులు బండి.అనిల్,మీసాల.వినోద్ అంబటి. రాహుల్, మంద మురళి బండి.రంజిత్,కొంపెల్లి శ్రీను బండి.రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది

# కాంగ్రెస్ మేనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేయాలి...

మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి...

మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి...

కేసముద్రం,నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు మేనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేసి మానుకోట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేయాలని మహబూబాబాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశానికి వేం నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నికల సమయం దగ్గర పడుతున్నందున పార్టీ నాయకులు,కార్యకర్తలు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 80 సీట్లతో అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మానుకోట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ఉత్తముడని వివరిస్తూ,తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని,హస్తం గుర్తుపై ఓటు వేసి డాక్టర్ మురళి నాయక్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



కాగా టీపీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం మండలానికి విచ్చేసిన సందర్భముగా పలువురు నాయకులు, కార్యకర్తలు వేం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్,డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి,కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, సీనియర్ నాయకులు కదిర సురేందర్,బండారు వెంకన్న,బండారు దయాకర్,ముదిగిరి సాంబయ్య,తేరాల వీరభద్రం,చల్ల లింగారెడ్డి, దామెర కొండ ప్రవీణ్ కుమార్,చిలువేరు సమ్మయ్య గౌడ్,తరాల వీరేశ్ యాదవ్, కూరెల్లి సతీష్,ధరావత్ బాలు నాయక్, బానోత్ వెంకన్న, మహమ్మద్ అయుబ్ ఖాన్, మహ్మద్ తాజుద్దీన్, బాదావత్ సక్రాం నాయక్, మహమ్మద్ నవాజ్ అహ్మద్,అల్లం గణేష్, తోట అఖిల్, పాణి, సమీర్,శశి తోపాటు పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.